# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 265 (కాంప్లిమెంటరీ కాపీ) 9-6 - 2024 పేజీలు : 14

Digital Edition









## నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

సమగ్ర విచారణ జరపాలన్న కెటిఆర్

2లో

# నేడు ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం

- మోడీతో ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి
- ప్రమాణస్వీకారోత్సవానికి ముస్తాబైన రాష్ట్రపతి భవన్
- సాయంత్రం 7.15 గంటలకు ప్రమాణ కార్యక్రమం
- ఢిల్లీ అంతటా భద్రత కట్టుదిట్టం..కమెండోల పర్యవేక్షణ
- ఢిల్లీకి చేరుకుంటున్న విదేశీ ప్రముఖులు

నరేంద్రమోదీ మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా ప్రమాణం చేస్తారు.



వార్త 6లో




## లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతగా రాహుల్

సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఆదరణ
ఎన్నికల్లో ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించారు
అయినా కాంగ్రెస్ ధైర్యంగా నిలబడి గెలిచింది
సమావేశ వివరాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్



## తెలంగాణ ప్రయోజనాల తాకట్టు

2లో



# అక్షర యోధుడు అస్తమయం

- అస్వస్థతతో ఆస్పత్రిలో తుదిశ్వాస
- ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు

2లో



## జగన్, కెసిఆర్‌లకు బుద్ధి చెప్పిన ప్రజలు: వివేక్

2లో



వార్త 2లో

## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేపప్రసాదం ప్రారంభం

## నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

### ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆర్టీసి

హైదరాబాద్,



తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది.. ఆదివారం జరగనున్న గ్రూప్ 1 పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని.. రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్లడించారు.గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాల్విడం జరిగిందని సజ్జనార్ తెలిపారు.


# రాహుల్ జోడోతో పెరిగిన కాంగ్రెస్ బలం

### సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే వెల్లడి

న్యూఢిల్లీ,

రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఓట్లు సీట్లు పెరిగాయన్నారు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే. మణిపూర్‌లో రెండు సీట్లు గెలుచుకున్నామని, మహారాష్ట్రలో అతిపెద్ద పార్టీగా అవతరించామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన సిడబ్ల్యూసి సమావేశంలో పాల్గొన్న ఖర్గే.. ప్రజలు పార్టీపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయొద్దన్నారు. ఇండియా కూటమి పలు రాష్ట్రాల్లో గణనీయమైన పాత్ర పోషించిందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక హాజరైన మీటింగ్ లో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ అఓ సుక్విందర్ సింగ్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, అచిఅ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర రాజనర్సింహ, అటెండ్ అయ్యారు. ఏపీ నుంచి రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, జేడీ శీలం, పల్లంరాజు హాజరయ్యారు.








## రామోజీ మృతి పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

పత్రికా రంగంలో రామోజీ సేవలు అమోఘం
నివాళి అర్పించిన మాజీ సిఎం కెసిఆర్
భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన కెటిఆర్ తదితరులు

వార్త 2లో

# నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

## సమగ్ర విచారణ జరపాలన్న కెటిఆర్

హైదరాబాద్,

నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. హై లెవల్ ఎక్స్ పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (?4, –1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేటీఆర్ కేంద్రం ముందుంచారు. గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో టాప్ 5 ర్యాకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నాం.గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రామాణిక పద్దతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతుంది. కానీ 1500 మంది విద్యార్థుల గ్రూప్‌కు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. అది సరైన విధానం కాదు. ఈ మొత్తం వ్యవహారంపై హై లైవల్ ఎక్స్‌పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రయోజనాల తాకట్టు

### ఆదిత్యనాథ్ దాస్‌ను వెంలనే తొలగించాలి

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్,

తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి నుంచి ఆదిత్యానాథ్ దాస్‌ను తొలగించాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదిత్యానాథ్ దాస్ నియామకం తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశిస్తున్నాడు.. శిష్యుడు రేవంత్ పాటిస్తున్నాడని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందే తెలంగాణపై చంద్రబాబు పెత్తనం మొదలైందనడానికి ఈ నియామకమే నిదర్శనం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన తెలంగాణకు రుణపడి ఉంటాడా? పదవిని లాగేస్తారన్న భయంతో చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటాడా? నాడు జలయజ్ఞం ప్రాజెక్టుల నుండి నిన్న పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేసి పనులు ఆపిన వ్యవహారంలో ఆదిత్యాదాస్‌ది కీలకపాత్రని అన్నారు. ఏపీ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తికి తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి ఎందుకు కట్టబెట్టారో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల వ్యతిరేకిగా ముద్రపడ్డ వ్యక్తిని ఏ ప్రయోజనాల కోసం ఈ పదవిలో కూర్చోబెట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యక్తిగతంగా ఒక ప్రభుత్వ అధికారిగా ఆయన పట్ల మాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. కానీ ఆంధ్రకు కృష్ణా ప్రాజెక్టుల నుండి నీటిని తరలించడంలో ఆయనది కీలకపాత్ర. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి గత పదేళ్లుగా ఆయన ఏపీ తరపున కొట్లాడిన వ్యక్తి ఆయన తెలంగాణకు న్యాయం చేస్తాడా? కేఆర్ఎంబీలో తెలంగాణ వాదనను తొక్కిపెట్టి ప్రాజెక్టుల మీద హక్కులు కోల్పోయేలా చేసిన వ్యక్తిని నియమించడం వెనక కాంగ్రెస్ ఆలోచన ఏంటి..? పోతిరెడ్డిపాడు, దుమ్ముగూడెం, రాయలసీమ ఎత్తిపోతల పథకాలతో తెలంగాణ నీటిని తరలించడంలోనూ ఆదిత్యాదాస్‌దే కీలకపాత్ర.. అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రయోజనాల కోసం కృషిచేస్తాడా? తెలంగాణ ప్రాజెక్టులు, జల వనరుల మీద అపారమైన అనుభవం, అవగాహన ఉన్న ఎందరో జల నిపుణులు ఉన్నారు వారిని పక్కనపెట్టి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తిని ఎంచుకోవడం వెనక కారణాలేంటి..? కాంగ్రెస్ పాలనలో పాలమూరు మరోసారి ఎడారి అయ్యేలా ఉంది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# జగన్, కెసిఆర్‌లకు బుద్ధి చెప్పిన ప్రజలు: వివేక్

తిరుమల,

తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్, జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఇలాగే సమాధానం చెప్తారని ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో మోడీకి సైతం ఆదరణ తగ్గిందని, దానికి ఎన్డీయే కూటమి గెలుపొందని సీట్లే నిదర్శనమన్నారు ఎమ్మెల్యే వివేక్. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో అభ్యర్థులను బెదిరించి గెలవాలని చూసిందని ఆరోపించారు. కానీ ప్రజలంతా గమనిస్తున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చిందన్నారు. పెద్దపల్లి ఎంపీగా వంశీకృష్ణ మంచి మెజారిటీతో గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అహంకార నేతలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

# రామోజీ మృతికి చంద్రబాబు దిగ్భ్రాంతి

### మీడియా రంగంలో ఆయనది ప్రత్యేక శకం

### అసామాన్య విజేత అంటూ చంద్రబాబు నివాళి

అమరావతి,

ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఢిల్లీలో ఉన్న చంద్రబాబు నేరుగా ఫిల్మ్‌సిటీకి చేరుకుని భార్యతో కలసి రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని తామంతా భావించామని.. కానీ ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి అని.. ఆయన మరణం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా తీరని లోటని చంద్రబాబు అన్నారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని పేర్కొన్నారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించారన్నారు. మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేకమైన శకం అని చంద్రబాబు కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పనిచేశారని అన్నారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరమని, ఆయన ఇక లేరు అనే విషయాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# అక్షర యోధుడు అస్తమయం

### అస్వస్థతలో ఆస్పత్రిలో తుదిశ్వాస

### ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్

### అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

### ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు



హైదరాబాద్

తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంతలోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లావారు జామున రామోజీరావు అస్తమయం చెందారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

# ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేపప్రసాదం ప్రారంభం

### వివిధ రాష్ట్రాల నుంచి భారీగా ప్రజల రాక

హైదరాబాద్,

మృగశిరకార్తె ప్రారంభంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం అయ్యింది. చేప మందు కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు బిహార్, యూపీ, చత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. వేలాదిమందితో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. మందు కోసం ఆస్తమా బాధితులు పెద్దఎత్తున వస్తున్నారు. క్యూలైన్‌లో ఉన్నవారికి నాలుగు గంటలకుపైగా సమయం పడుతోంది. భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో నాంపల్లి పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. జూన్ 9 ఉదయం 11గంటల వరకు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. అది తీసుకుంటే ఆస్తమా, ఉబ్బసం, శ్వాస సమస్యలు తొలగి పోతాయంటూ కొందరు విశ్వసిస్తారు. దీంతో ప్రతి సంవత్సరం రెండ్రోజులపాటు బత్తిని సోదరులు చేప మందు పంపిణీ చేస్తుంటారు. మృగశిర కార్తె తర్వాత మాత్రమే వారు చేప మందు ఇవ్వడం ప్రత్యేకం. బత్తిని సోదరుల ఇంట్లో ఉన్న బావి నీటిలో ఔషధ గుణాలు ఉంటాయని కొంతమంది విశ్వసిస్తారు. ఆ నీటితో ప్రసాదం తయారు చేయడంతో శ్వాస సంబంధిత బాధితులు ఎగబడుతున్నారు. మందును చేప పిల్లల నోట్లో కుక్కి.. దాన్ని బాధితుల గొంతులో వేస్తారు. దీంతో వారికి శ్వాస సంబంధిత వ్యాధులు తగ్గుతాయని బత్తిని సోదరులు చెప్తుంటారు. కానీ ఈ మందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. చేపమందు కోసం వచ్చే వారి కోసం టీజీ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల నుంచి నాంపల్లికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించింది.

# రామోజీ మృతి పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

### పత్రికా రంగంలో రామోజీ సేవలు అమోఘం

### నివాళి అర్పించిన మాజీ సిఎం కెసిఆర్

### భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన కెటిఆర్ తదితరులు



హైదరాబాద్,

ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87 మృతి పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా రామోజీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ కూడా రామోజీ మృతి పట్ల సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. రామోజీ గారి మరణం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని ఆయన నిజమైన దార్శనికుడని అభివర్ణించారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఎన్నో అసమానతలు ఉన్నప్పటికీ గొప్ప విజయాన్ని ఎలా సాధించవచ్చో ఆయన జీవితం, ప్రయాణం చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ క్రమంలో తెలుగు మీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. గత దశాబ్దంలో నేను చాలాసార్లు సంభాషించే అవకాశాన్ని పొందానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో రామోజీ రావు పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు పత్రికా రంగంతో పాటు తెలుగు ప్రసార మాధ్యమాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పుకు రామోజీ రావు బీజం వేశారు. ఈనాడు పత్రిక స్థాపించిన తర్వాత, ఈటీవీ ద్వారా ఎల్ట్రానిక్ మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రొఫెషనిలజంతో, విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీ రావు గుర్తుగా నిలిచిపోతారు. తెలుగు భాషాభివృద్ధి కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునేవారు. తెలుగు ప్రజలు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల గురించి గొప్పగా మాట్లాడేవారు. ఎన్నో సందర్భాల్లో ఇదే ఫిలిం సిటీలో వారిని కలుసుకునే అవకాశం తనకు లభించింది. మొబైల్ ఎన్‌సైక్లోపీడియా లాగా అన్ని విషయాలు చెప్పేవారు. రామోజీ మృతి తెలుగు పత్రికా రంగానికే కాకుండా ప్రపంచంలోని తెలుగు వారందరికీ తీరని లోటు అని పేర్కొన్నారు. యూనివర్సల్ స్టూడియో స్థాయిలో రామోజీ ఫిలిం సిటీని నిర్మించాలన్న విజన్ రామోజీ రావుకే ఉండే. ఆయన ఆలోచనలు, జ్ఞాపకాలు తప్పకుండా భవిష్యత్‌లో అందరికీ స్ఫూర్తిని ఇస్తాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఎప్పటికీ తెలుగు జాతి ఆయనను గుర్తు పెట్టుకుంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకులు రామోజీ రావు మృతి చాలా బాధాకరం అని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇదీ సంగతి, నమ్మలేని నిజాలు, ఇది కథ కాదు, ఫాంటమ్ లాంటి విలక్షణీయ ఫీచర్స్‌తో ఈనాడు పత్రికను రామోజీ రావు నడిపిన తీరు అమోఘం. పత్రికలను చదివే అలవాటు ఈనాడు నుండే వచ్చింది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు

### ఆయన లేరన్న వార్త జీర్ణించకోలేక పోతున్నా


### తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జనసేనాని

అమరావతి,

బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు లేరనే వార్త ఆవేదన కలిగించిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారన్నారు. అక్షరయోధుడు రామోజీ రావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాం÷–రతికి లోనయ్యానన్నారు. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిశాక.. కోలుకొంటారని భావించానని పవన్ తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనంగా మారిందని పవన్ తెలిపారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారన్నారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారని పవన్ తెలిపారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాదని.. ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామోజీరావు దక్షతను తెలియచేసిందన్నారు. ప్రజా ఉద్యమాలకు రామోజీ వెన్నుదన్నుగా నిలిచారని పవన్ అన్నారు. పత్రికాధిపతిగానే కాకుండా సినీ నిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాధించారన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను వేదికగా చేశారన్నారు. మీడియా మొఘల్‌గా రామోజీరావు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్ళడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారన్నారు. అక్షర యోధుడు రామోజీ రావు గారు అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోందన్నారు. ఆయన స్ఫూర్తిని నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకోవాలన్నారు. రామోజీరావు కుటుంబానికి తన తరఫున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతిని పవన్ తెలిపారు.



## పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి//షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా

నల్గొండ జిల్లా,పిఏ పల్లి మండలం, దేవరకొండ నియోజకవర్గం షేక్ ఇమామ్ భాష,అసీఫా భేగం పుత్రిక లాఫియా భేగం నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పాండురంగారెడ్డితో పాటుతిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ యంపిపి, తిరుమలనాధ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, సైదిరెడ్డి,వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ఆ ప్రైవేట్ స్కూల్లో చేర్పించవద్దు



టి. ఎన్. వి .వి అధ్యక్షులు- చిరంజీవి
వలిగొండ జూన్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి:

వలిగొండ మండల పరిధిలో నిరుద్యోగ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సమావేశంలో చిరంజీవి మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా వలిగొండ మండల కేంద్రంలో ఓ ప్రైవేటు పాఠశాల పేరుతో పిల్లలను చేర్పించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆ పాఠశాలకు ఎలాంటి పర్మిషన్ లేదు అని మేము యాక్షన్ తీసుకుంటామని తెలియజేశారు, కావున వలిగొండ మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు తొందరపడి పిల్లల నీ ఆ ప్రైవేట్ స్కూళ్లలో చేర్పించి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ప్రభాకర్ ,మురళి ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ ఎం ఈ ఓ వివరణ ప్రజా గొంతుక రిపోర్టర్ ఎంఈఓ ని సంప్రదించగా నేటి వరకు ప్రపోజల్ లో ఉన్నందున వెరిఫికేషన్ చేస్తున్నామని. ఇప్పటివరకు ఎలాంటి పర్మిషన్ లేదని తెలిపారు.

## ప్రజల్లో మీడియా పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచిన అక్షర శిల్పి రామోజీ రావు

తెలంగాణ ప్రదేశ్
కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట



జిల్లా మహిళా అధ్యక్షురాలు,కే.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఈనాడు గ్రూప్స్ అధినేత, పద్మవిభూషణ్ గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు,కే.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఆయన మరణం తెలుగు పత్రికా, మీడియా, వ్యాపార రంగాలకు తీరని లోటని ఆమె అన్నారు. ఈనాడు దినపత్రికతో ప్రజల్లో మీడియా పట్ల సానుకూల ధృక్పదాన్ని పెంచిన అక్షర శిల్పి. "తెలుగు – వెలుగు" తో అమ్మ భాషకు వన్నె తెచ్చేందుకు విశేష కృషి చేసిన భాషాభిమాని రామోజీ రావు అంటూ గుర్తు చేసుకున్నారు. రామోజీరావు గారు ఏ రంగంలో ఉన్నా అత్యున్నత ప్రమాణాలు నిర్దేశించుకున్నారని.. విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు,కే.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి తెలిపారు. రామోజీరావు లేని లోటు పూడ్చలేనిదని వెల్లడించారు. ఈనాడు, ఈటీవీతో తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాజీ మార్గమే రాజ మార్గం -జూనియర్ సివిల్ జడ్జి రాణి




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు ఇంచార్జీ జూనియర్ సివిల్ జడ్జి కే.రాణి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రాణి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసులలో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందనీ అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డ కేసులకు ఎలాంటి అప్పీల్ ఉండదని పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, ఆబ్కారీ శాఖ కేసులు, భార్యాభర్తల వివాదాల సంబంధించి 100 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, సిఐ సుబ్బారెడ్డి, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐ లు శ్రీధర్, ఓంకార్ యాదవ్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, బోయిని భూమయ్య, ఆవుల శివకృష్ణ సామల రాజేంద్రప్రసాద్, రుద్రారపు నరసయ్య, వడ్లకొండ రవి కిరణ్, బొబ్బిలి శ్యాం లతో పాటు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలకరిలో మెరిసే ఆరుద్ర పురుగులు ...

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ జూన్ 8

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం



ఆరుద్ర పురుగు... వానకాలంలో తొలకరి జల్లు కురియగానే నేలపై కనుల విందు చేస్తాయి. ఎరుపు రంగులో చిన్నవిగా కనిపించే ఈ పురుగులు బీడువారిన నేలల్లో వర్షం కురవగానే మట్టిలో నుంచి వస్తాయి.ఆరుద్ర కార్తెలో తొలకరి చినుకులు కురవగానే నేలపై ఎర్రగా మెరుస్తూ కనిపిస్తాయి. వర్షాకాలంలో ప్రత్యేకంగా కనిపించే ఆరుద్ర పురుగుల గురించి విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం!

వానలు కురియగానే కనిపించే ఈ పురుగును చూడగానే రైతన్న ఎంతగానో పులకరిస్తాడు. తొలకరి చిరుజల్లుతో ఎన్నో అందాలను పరిచయం చేసి ప్రకృతిలో భాగమైనవి, ఈ ఆరుద్ర పురుగులు. ప్రకృతిలో ఎన్నో రకాల పురుగులు కనిపించినప్పటికీ...ఇవి ఎంతో ప్రత్యేకం. ఎరుపు రంగులో కనిపించే ఈ పురుగులు వేలి గోరంత పరిమాణంలో ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో వీటిని కుంకుమ పురుగులు అని కూడా అంటారు.

ఆరుద్ర పురుగు వచ్చిందంటే....ఏడాదంతా వర్షాలే!

వర్షాకాలం ఆరంభంలో, ఆరుద్ర కార్తె ప్రారంభంలో కనిపించే ఈ ఎర్రని పురుగు ఎంతో ప్రత్యేకమైనది. ఈ పురుగు కనిపించిందంటే చాలు ఏడాదంతా భారీ వర్షాలు కురుస్తాని నమ్ముతారు రైతులు. కాలువలు,కుంటలు నీటితో నిండి, పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వసిస్తారు. ఎర్రగా కనిపించే ఈ కుంకుమ పువ్వుల రాకను శుభసూచికంగా భావిస్తారు.

వర్షా కాలంలో వ్యవసాయ పనులు మొదలు పెట్టకముందుకే కనిపడే పురుగు ఆరుద్ర పురుగు. ఎర్రటి వస్త్రాన్ని చుట్టుకున్నట్లుగా కనిపించే ఈ పురుగా ఎరుపు రంగులో బొద్దుగా, ఎంతో అందంగా కనిపిస్తుంది. ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఆరుద్ర కార్తె ప్రారంభంలో ఏడాది ఒక సారి మాత్రమే ఈ పురుగు కనిపిస్తుంది.

ఈ ఆరుద్ర పురుగు యొక్క శాస్త్రీయ నామం ట్రోంబిడియం(%టతీశీఎఎఱఎఱబఎ%). ఏడాదికి ఒక్కసారే కనిపించే ఈ ఆరుద్ర పురుగు పేరు మీద తెలుగులో సామెతలు కూడా ఉన్నాయి. ఎప్పుడో ఒక సారి కనిపించే వ్యక్తులను, అరుదుగా వచ్చే అతిథిని ఆరుద్ర పురుగుతో పోల్చుతుంటారు.

పూర్వ కాలంలో ఈ ఆరుద్ర పురుగులు ఎక్కువగా కనిపించేవి. క్రిమి సంహారక మందుల వాడకం వల్ల, పంట పొలాల్లో రసాయన ఎరువుల వినియోగం ఇటీవలి కాలంలో ఎక్కువైపోయింది. దీంతో పాటు పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో ఆరుద్ర పురుగుల ఉనికి ప్రశ్నార్థకమైంది. గ్రామీణ ప్రాంతంలో బాల్యంలో ఆరుద్ర పురుగులను ఎక్కువగా చూసిన వారు, వారి బాల్యాన్ని గుర్తు చేసుకుంటారు. ఎప్పుడూ భూమి లోపల నివాసం ఉండే ఈ ప్రత్యేకమైన పురుగులు, వర్షకాలం తొలకరి జల్లులు కురిసినప్పుడు మాత్రమే బయటకు వచ్చి కనువిందు చేస్తాయి.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం.జడ్పిటిసి ఇర్పాశాంత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కి, పట్టభద్రుల ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్. తీన్మార్ మల్లన్న కి అభినందనలు తెలియజేసిన చర్ల జడ్పిటిసి ఇర్ప శాంత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఎంపీ పోరిక బలరాం నాయక్ కి ఓటు వేసిన ఓటరు మహాశయులందరికి మరియు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చింతపండు నవీన్ కుమార్.తీన్మార్ మల్లన్న కి ఓటు వేసి గెలిపించిన గ్రాడ్యుయేట్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థులకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న, పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ చర్ల మండలంలో అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క కి,మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి %ు% వ్యవసాయ, చేనేత శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, రెవిన్యూ శాఖమాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య కి,భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి,టీపీసీసీ సభ్యులకు, నియోజకవర్గ సమన్వయ కర్తలకు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, మండల నాయకులకు,కార్యకర్తలకు, బూత్ కమిటీ సభ్యులకు,ఇన్చార్జిలకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

## ప్రైవేటు స్కూలు మరియు కాలేజీల లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

పాల్దే కృపా జ్యోతితెలంగాణ ప్రజా సైన్యం పార్టీ
వ్యవస్థాపక అధ్యక్షురాలు
భువనగిరి జూన్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి




కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలో మరియు స్కూలు ఫీజుల దోపిడీ నియంత్రించాలని,

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా సైన్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు పాల్దే కృపాజ్యోతి డిమాండ్ చేయడం జరిగింది .

శనివారం ఒక ప్రకటన.విడుదల చేస్తూ. కృపా జ్యోతి మాట్లాడుతూ,

రాష్ట్రంలో ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని అయినా కూడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది.లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజలకు చదువు అందకుండా చేస్తున్నారని అధిక ఫీజులతో ప్రజల రక్తాన్ని తాగుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లను ప్రారంభించి విద్యాసంస్థలలోనే పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు మొదలైనవి వారి క్యాంపస్ లోనే అమ్ముతూ పెద్ద ఎత్తున వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల లోబడి ఫీజుల వివరాలను బోర్డులో ఏర్పాటు చేయాలన్నారు కానీ చాలా స్కూల్స్ మరియు కాలేజీలు ఈ నిబంధనలను పాటించకుండా ఇష్టారీతిన ఫీజులను వసూలు చేస్తున్నారు. స్కూలు ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, బస్ ఫీజులు, హాస్టల్ ఫీజులు అంటూ రకరకాల ఫీజుల పేరుతో డబ్బులు పెద్ద ఎత్తున దోచుకుంటున్న కనీసం విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఏమి పట్టించుకోవడం లేదని ఆమె ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు .

రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు పెద్ద ఎత్తున విద్య పేరుతో చేస్తున్న ఈ వ్యాపార దోపిడిని నియంత్రించకపోతే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజాసైన్యం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు. నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## రామోజీరావు మృతికి ఎమ్మెల్యే వంశీకృష్ణ సంతాపం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. రామోజీరావు మృతిపై అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు.'సామాన్యుడిగా కెరీర్ ప్రారంభించి అత్యున్నత స్థాయికి ఎదిగారు. జీవితాంతం నిబద్ధత, క్రమశిక్షణతో ఉన్నారు. చేపట్టిన ఏ పని అయినా సరే నైతిక విలువలు పాటించి మిగతవారికి ఆదర్శంగా నిలిచారు. పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు తెలుగు జాతికి గర్వంగా నిలుస్తాయి.

తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు చిరస్మరణీయులు. రామోజీ రావు వామపక్ష భావజాలం కలిగి ఉండేవారు. రామోజీ రావు మహనీయులు. రామోజీరావు కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం అని' అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.

## అచ్చంపేటలో అనూహ్య పరిణామం.!



- అచ్చంపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ గురి
-కత్తులు దూసి గొడవలకు కారణమైన కౌన్సిలర్ కాంగ్రెస్ లో చేరిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేటలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఇరు పార్టీలు కత్తులతో దాడి చేసుకున్న ఘటనకు కారణమైన బిఆర్ఎస్ 2వ వర్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజును శనివారం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికలు జరిగిన మరుసటి రోజు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు ఇంటిపై దాడికి దిగారు. దానికి ప్రతిదాడిగా కొద్దిరోజుల క్రితమే కాంగ్రెస్ కార్యకర్తలపై టిఆర్ఎస్ కౌన్సిలర్ భర్త సుంకరి బాలరాజు కత్తులతో అత్యంత కిరాతకంగా దాడికి యత్నించాడు.ఇదంతా రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారం రేగింది. అయితే అనూహ్యంగా అదే బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ నిర్మల బాలరాజు మరి కొంతమంది తన వర్గం కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ప్రస్తుతం అచ్చంపేటలో ఈ పరిణామం హాట్ టాపిక్ అయింది. ఈనెల 12న అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతుందని ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మెజారిటీ కోసం బిఆర్ఎస్ పార్టీలో ఉన్న రెండో వార్డ్ కౌన్సిలర్ ను ఆహ్వానించినట్లు చర్చ జరుగుతుంది. ఫలితంగా గొడవలకు కూడా జరగకుండా ఫుల్ స్టాప్ పడుతుందన్న ఉద్దేశంతో పార్టీలోకి తీసుకున్నట్లు చర్చ జరుగుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ 11 నుండి 12 మంది కౌన్సిలర్లతో అవిశ్వాస తీర్మానానికి ముందుకెళుతున్నట్లు తెలుస్తోంది.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన విద్యా

**నిరుపేద కుటుంబాలకు చెందిన బడిఈడు పిల్లలంతా బడిలో చేరాలి**

**గత 5 సం"రాల నుంచి 10వ, తరగతి ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులే మండల టాపర్లు**

**కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్**



కుల్కచర్ల,ప్రజాగొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల, రాంనగర్, గొప్య నాయక్ తాండ మరియు చౌడాపూర్, మమ్మదాబాద్ పరిధిలోని వివిధ గ్రామాలలో కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.బాలచందర్ ఆదేశాల అనుసారంగా పాఠశాల అధ్యాపక బృందం ప్రొపెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం మూడవ రోజు ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్బంగా రాజు, గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున తాండలలో, గ్రామాలలో ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని సూచించారు.ఏ ఒక్క విద్యార్థి కూడా బడిని వదిలిపెట్టి ఇతరత్రా పనులు చేయకూడదని, ప్రతి పిల్లవాడు బడిలో ఉండే విధంగా బాధ్యయూతంగా తల్లిదండ్రులు చొరువ తీసుకోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించాలని అన్నారు.అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఒక్క విద్యావంతులు,మేధావులు, నాయకులు,యువజన సంఘం సభ్యులు అందరూ తోడ్పాటును, సహకారాన్ని అందించాలని తల్లి దండ్రులను కోరారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 3 నుంచి 10వ, తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.మా ఆశ్రమ పాఠశాలలో విశాలమైన గ్రౌండ్, మంచి భవనం ఆకర్షణీయంగా ఆహ్లాదకరంగా అన్ని హంగులతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ఉంటుందని పేర్కొన్నారు.జూన్ 12న పాఠశాల ప్రారంభ సమ యానికి విద్యార్థులకు ఆహ్లాదకరమైన తరగతి గదులతో కూడిన పాఠశాల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ప్రతి విద్యార్థి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చేరాలని ఉచిత సౌకర్యాలను,ఉచితంగా 4జతల యూనిఫాం,రెండు గుడ్లు, రెండు అరటి పండ్లు, ఉదయం సాయంత్రం స్నాక్స్,మూడు పూటల భోజనం,ప్రతి ఆదివారం చింకెనుతో కూడిన భోజనం,ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,వర్క్ షీట్స్ తదితర సదుపాయాలను ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాండు, హరిప్రసాద్,చందర్, మోహన్, బాలమణి, బాల్ రాజు,ఘంటసాల పెంటయ్య, పురుషోత్తం, బాల్య,హన్మ్య, రాజా, రాము పాల్గొన్నారు.

## అలుపెరుగని అక్షర యోధుడు రామోజీరావు..




**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు "తుమ్మల యుగంధర్ "**

**ఈనాడు చైర్మన్ రామోజీకి కాంగ్రెస్ నివాళులు**

**అక్షర యాత్రికులకు ఆదర్శమని ప్రశంస**

ప్రజా గొంతుక /జూన్ 08(తెలంగాణ బ్యూరో

సాధారణ వ్యక్తిగా జీవితాన్ని మొదలుపెట్టి అక్షర యోధుడిగా అలుపెరుగని యాత్ర చేసి చరిత్ర సృష్టించిన యోధుడు ఈనాడు గ్రూప్స్ చైర్మన్ రామోజీరావు.. అని తుమ్మల యుగంధర్ కొనియాడారు. దివంగతులైన రామోజీరావుకు ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 70వ దశకంలో ఒక ఆదర్శంతో పత్రికను స్థాపించిన రామోజీరావు ఎన్ని విమర్శలు వచ్చినా ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని వీడకుండా పత్రికను ఆదర్శవంతంగా ముందుకు నడిపారని కొనియాడారు. కొందరు రాజకీయ నాయకులకు నచ్చిన నచ్చకపోయినా ఆయన తన పంథా వీడకుండా ముందుకు సాగర్ అన్నారు. ఈనాడు తో పాటు ఈటీవీ గ్రూపుల సంస్థ చైర్మన్ గా, మార్గదర్శి, ప్రియా పచ్చళు ్ళ వంటివి వెలుగులోకి తెచ్చిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు. అలాంటి పత్రిక దిగ్గజం ఈ రోజున కన్నుమూయడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఆ భగవంతుడు రామోజీ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఎక్కడ ఉన్న ఆయన ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నట్లు వివరించారు.

## నిరుపేద మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



ప్రజా గొంతుక న్యూస్/కాల్వ శ్రీరాంపూర్,

నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన పెంద్యం నగేష్ ఇటీవల మృతి చెందడంతో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య. ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి 1 కింటాల్ బియ్యాన్ని అందించారు. శనివారం మృతిని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ, జిల్లా పద్మశాలి అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిరు పేదలు ఎవరైనా పద్మశాలి కులస్తులు మృతి చెందిన నిరుపేద అమ్మాయి వివాహం జరిగిన , నిరుపేద విద్యార్థులు పై చదువులు చదువుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి జిల్లా అడక్ కమిటీ ఆధ్వర్యంలో చేయూతనందించి ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ సభ్యులు సబ్బని రాజమల్లు, పెగడ చందు, ఆడెపు అంబదాస్, గాదాసు రవీందర్, మాజీ సర్పంచ్ ఆడెపు రాజు, ఆడెపు శ్రీనివాస్, కాల్వ శ్రీరాంపూర్ అధ్యక్షులు గోలి సుధాకర్, ఓడ్నాల శ్రీనివాస్, రాజయ్య, నరసయ్య, రమేష్, కాసర్ల శ్రీనివాస్, ఎనగందుల సంతోష్, వడ్డేపల్లి వెంకన్న, లతో పాటు మృతుని కుటుంబ సభ్యులు పద్మశాలి కుల బాంధవులు పలువురు పాల్గొన్నారు.

## నల్లగొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక తీన్మార్ మల్లన్న గెలుపు బీసీల విజయం



ప్రజా గొంతుక ఎనిమిది ప్రతినిధి :

సి రం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం నల్లగొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక తీన్మార్ మల్లన్న పోటీ చేసి ఒక బీసీ వ్యక్తిగా పోటీ చేస్తే సబ్బండ వర్గాల మద్దతుతో గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బీసీ నాయకుడు ప్రశ్నించే గొంతుక అత్యధిక మెజార్టీతో గెలవడం సంతోషమని బీసీ సంఘం నాయకులు వర్షం వ్యక్తం చేశారు.మేధావివర్గమైనటువంటి బీసీ నాయకుడిని శాసన మండల్లోకి పంపడం సంతోషమని అన్నారు.విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు కలిసి మన వాదాన్ని వినిపించాలని కోరారు.ముందు ముందు పోరాటం చేసి మన హక్కులను సాధించుకోవాలని కోరారు.ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్,ఉమ్మడి చందంపేట గౌడ సంఘం మండలం అధ్యక్షులు కుంభం బాలచందర్ గౌడ్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు సిరందాస్ వెంకటేశ్వర్లు, శాంతిరాజ్, బొడ్డుపల్లి సంజీవ, గౌరోజు బ్రహ్మచారి, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలో తీన్మార్ మల్లన్న



భువనగిరి జూన్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ర్యాలీలో మల్లన్న తో పాటు భువనగిరి శాసనసభ్యులు. అనిల్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్. బిర్లా ఐలయ్య. తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలూరు గ్రామంలో బడిబాట కార్యక్రమం



**బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాల చేర్పించేందుకు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.**

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//లిచిక్కిరి (శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులోని ప్రభుత్వ పాఠశాలని, ప్రైవేట్ పాఠశాలలకి ధీటుగా తయారుచేసుకోవడంలో భాగంగా పాఠశాలలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తూ, పాఠశాలలో ఉన్న వసతుల వివరాలు, అలాగే ప్రతిభ వంతులైన ఆధ్యాపకుల ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులు ద్వారా విద్యాభ్యాసం జరుగుతున్నా విషయాలని విద్యార్థుల తల్లితండ్రులకు వివరించటం జరిగిందన్నారు.

అలాగే పాఠశాలలో ప్రస్తుతం అందిస్తున్న క్వాలిటీ అఫ్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, అలాగే ఈ సంవత్సరం నుండి పిల్లల కోసం కొత్తగా ఏర్పాటు చేసుకున్న పీఈటి ట్రైనర్ మరియు ఎన్ఎంఎంఎస్ గురుకుల ఎగ్జామ్స్, ఇతర పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, ఇంకా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్ ద్వారా పిల్లల కోసం ఇస్తున్న ప్రత్యేక మోటివేషనల్ ప్రోగ్రామ్స్ గురించి కూడా విద్యార్థుల తల్లితండ్రులకి తెలపడం జరిగిందన్నారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతని వివరిస్తూ నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా 5 సంవత్సరాలు నిండిన విద్యార్థులని, అలాగే వివిధ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులని తుమ్మలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ చేసుకున్నమన్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న ప్రయివేట్ బడులలో చదివించకుండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ బడుల్లో చదివించి డబ్బుని, సమయాన్ని ఆదా చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులకు సూచించటం జరిగిందన్నారు.

ఈ బడిబాట కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ ఉంటే. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలోనే మేలైన. విద్య.



వలిగొండ జూన్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రభుత్వం ఆచరణలో నిజాయితీగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తే సమయపాలన పాటిస్తే విద్యార్థులు నూటికి నూరు శాతం మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలలపై శ్రద్ధ పెట్టకుండా వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పాఠశాలలకు సమయపాలన పాటించకపోవడం వారానికి రెండు మూడు రోజులు సెలవులు పెట్టడం దూమ్మాల కొట్టడం వలన విద్యార్థులకు ఇబ్బందులు కలగడం సహజంగా చూస్తూనే ఉన్నాం కానీ ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన పాలన అందిస్తాం అంటూనే ఉపాధ్యాయులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కావడం లేదు. ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్షలు లక్షలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులతో సరైన విద్య అందించడంలో విఫలమవుతున్నారు అంతేకాకుండా వారు ఇష్టారాజ్యంగా సమయాపాలన పాటించకపోవడం మధ్యాహ్నం రెండు గంటలకే కొన్నిచోట్ల స్కూలు తాళాలు పడడం పర్యవేక్షణ లోపం కూడా స్పష్టంగా కనబడుతున్నది వీటన్నింటిపై పై అధికారులు శ్రద్ధ వహిస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఫలితాలు సాధించడంలో ముందు ఉంటారు కానీ విద్యార్థులకు సరైన పాఠాలు చెప్పడంలో ఉపాధ్యాయులు వెనుకంజ వేయడంతో పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు ఇది వాస్తవ పరిస్థితులు పై అధికారులు వాస్తవ పరిస్థితులను తెలుసుకొని. ప్రభుత్వ పాఠశాలలో సరైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తెలుగు జర్నలిజాన్ని విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీరావు

**టీయుడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కమిటీ సభ్యులు చందునాయక్**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ప్రత్యేకంగా తెలుగు భాష అభివృద్ధికి జర్నలిజం ద్వారా ఆయన కృషి ఎనలేనిదని, తన సేవలతో మీడియా, ఎంటర్టైన్మెంట్ ప్రపంచంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిన వ్యక్తి ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అని టియుడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కమిటీ సభ్యులు చందునాయక్ పేర్కొన్నారు. తెలుగు పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని, గుర్తింపును కల్పించుకున్న వ్యక్తి అని, ఈనాడు పత్రికనే కాదని, ఈటీవీ గ్రూపు ఆఫ్ ఛానెల్స్ ఏర్పాటు చేసి తెలుగు జర్నలిజంలో ఒక చరిత్ర సృష్టించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన అనారోగ్యంతో మృతిచెందడం చాలా బాధాకరమని ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని అయన అన్నారు. తెలుగు జర్నలిజానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన రామోజీ రావు అసామాన్య విజయాలు సాధించారని, తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకి దక్కుతుందని తెలిపారు. ఈనాడు పత్రిక, రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా ప్రపంచానికి తెలుగు వారి ఘనతను చాటిన ఘనుడని, పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు తెలుగు జాతికి గర్వకారణమని, యావత్ ప్రపంచానికి తెలుగు శక్తిని చాటిచెప్పిన రామోజీరావు చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.


## మత్స్యశాఖ సంఘం ముదిరాజ్ భవనం దగ్గర చేపల పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 08



గడ్డపోతారం చెట్ల పోతారం మృగశిర పండుగ సందర్భంగా మత్స్య శాఖ ముదిరాజ్ సంఘం బి నర్సింలు ఎన్ కుమార్ ఎస్ నాగేష్ బి దుర్గేష్ వి నరసింహ ఆధ్వర్యంలో ప్రతి ముదిరాజ్ కుటుంబం ఇంటింటికి సొసైటీ ద్వారా ఒక్క కిలో చేపలు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎంపీ శివ శంకర్,జిన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్,ఎం మాణిక్యం,ఎం రాము, ఎం జితేందర్,బి శేఖర్,ఎస్ మణిదీప్,ఏ మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మలో పాల్గొన్న మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి



డిప్యూటీ మేయర్ తల్లి దశ దినకర్మలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ తల్లి దశ దినకర్మ కార్యక్రమం బాలాపూర్ గ్రామంలోని వైబీ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఇబ్రహీం శేఖర్ తల్లి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## రామో జీ పార్థీవదేహానికి ఘన నివాళి



### ఫిల్మ్ సిటీలో నివాళులు అర్పించిన అందెల

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//(చిక్కిరి శ్రీకాంత్)

ఈనాడు, ఈటీవీ, రామోజీ గ్రూపు సంస్థల అధినేత శ్రీ చెరుకూరి రామోజీరావు పార్థీవదేహానికి నివాళి అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్.ఫిల్మ్ సిటీలో కార్పొరేట్ ఆఫీసులో పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ... కృషి, పట్టుదల, నిరంతరం శ్రమిస్తే సామాన్యుడు కూడా అసామాన్యుడిగా ఎదుగుతారని నిరూపించారని అన్నారు.మీడియాకు, తెలుగు సమాజానికి ఆయన లేని లోటు తీరనిదని అన్నారు శ్రీరాములు.రామోజీ రావు ఆత్మకు శాంతి చేకూరాలని.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు అందెల శ్రీరాములు.

## నిరుపేద మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



ప్రజా గొంతుక న్యూస్/కాల్వ శ్రీరాంపూర్,

నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన పెంద్యం నగేష్ ఇటీవల మృతి చెందడంతో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య. ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి 1 కింటాల్ బియ్యాన్ని అందించారు. శనివారం మృతిని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ, జిల్లా పద్మశాలి అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిరు పేదలు ఎవరైనా పద్మశాలి కులస్తులు మృతి చెందిన నిరుపేద అమ్మాయి వివాహం జరిగిన , నిరుపేద విద్యార్థులు పై చదువులు చదువుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి జిల్లా అడక్ కమిటీ ఆధ్వర్యంలో చేయూతనందించి ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ సభ్యులు సబ్బని రాజమల్లు, పెగడ చందు, ఆడెపు అంబదాస్, గాదాసు రవీందర్, మాజీ సర్పంచ్ ఆడెపు రాజు, ఆడెపు శ్రీనివాస్, కాల్వ శ్రీరాంపూర్ అధ్యక్షులు గోలి సుధాకర్, ఓడ్నాల శ్రీనివాస్, రాజయ్య, నరసయ్య, రమేష్, కాసర్ల శ్రీనివాస్, ఎనగందుల సంతోష్, వడ్డేపల్లి వెంకన్న, లతో పాటు మృతుని కుటుంబ సభ్యులు పద్మశాలి కుల బాంధవులు పలువురు పాల్గొన్నారు.

### గ్రూప్-1 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన

# బందోబస్తు పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/రామగుండము

బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు

పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు, ఎలక్ట్రానిక్ వాచ్లకు అనుమతి లేదు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 14 సెంటర్ల లో పరీక్ష రాయనున్న 6098 మంది అభ్యర్థులు.. మంచిర్యాల జిల్లా లో వ్యాప్తంగా 27 సెంటర్ల పరీక్ష రాయనున్న 9384 మంది అభ్యర్థులు. ఉదయం 10 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా 41 సెంటర్లలో మొత్తం 15,482 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పట్టణ ప్రధాన రోడ్డులు, చౌరాస్తాలలో సూచిన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని, షాపు యజమానులకు సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ సూచించారు.

అభ్యర్థులకు సూచనలు:- పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు పరీక్షా కేంద్రం గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు.

ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు.

అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్



లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.

హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసి ఉంటుంది.

అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.

ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తెలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల

# ద్వారా విద్యార్థులకు మౌలిక వసతులు. డిఇఓ మాధవి

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లె

మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల లో శనివారం రోజున

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి మాధవి, ఎంఈఓ సురేందర్ , ఎం ఎన్ ఓ దివాకర్ , స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వి.కవిత , గ్రామ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, యువకులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్,సభ్యులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి సిబ్బంది సి ఆర్ పి లు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన సదుపాయాలు,అనుభవజ్ఞులైన, అన్ని అర్హతలు గల

ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుచున్నదని ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని చర్చిస్తారని, రుచికరమైన మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందించడం, ఉచితంగా యూనిఫామ్స్, పుస్తకాలు,వర్క్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామని వీటిని అందరువినియోగించుకోవాలని సూచించారు. మెమో సురేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలల్లో బట్టి విధానంలో మాత్రమే విద్యను అందిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని అర్హతలు గల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని వివరించారు. గ్రామంలోని తల్లిదండ్రులు అన్ని రకాల సదుపాయాలు ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. తల్లిదండ్రులను పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తిని



వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపించే తల్లిదండ్రులు వారి పిల్లలను డీఈవో సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. బడి బాట ప్రతిజ్ఞను అందరితో చేయించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను 100% పూర్తి చేసినందుకుగాను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ స్వప్న, ప్రధానోపాధ్యాయులు ఏ బుచ్చిరెడ్డి , ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సజావుగా సాగాలి

### -టిపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్

జూన్ 08

సంగారెడ్డి జిల్లాలోనిఎట్టకేలకు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అందుకు ఉపాధ్యాయ లోకం నుండి హర్షం వ్యక్తం చేస్తున్నాం. 2023 జరిగినట్టే జరిగి వివిధ కోర్టు కేసులు మూలంగా మల్టీ జోన్ 1 లో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు బదిలీలు జరుగగా, మల్టీ జోన్ 2 లో ఏమి జరుగకుండా పూర్తి ప్రక్రియ నిలిచి పోయింది. దానితో 14 ఏండ్లుగా ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు నిరాశ కలిగింది. 18 ఏండ్లుగా పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు లేక, తొమ్మిదేండ్లుగా పదోన్నతులు లేక, ఆరేండ్లుగా బదిలీలు లేక విద్యా వ్యవస్థ అంతా వ్యవస్థల పాలయ్యింది. ఐదేండ్లుగా ఉపాధ్యాయ నియామకాలు లేక పాఠశాలలన్ని ఉపాధ్యాయ ఖాళీలతో దర్శనమిస్తున్నాయి. పదోన్నతులు లేక పర్యవేక్షణ, నియామకాలు లేక బోధన కుంటుపడింది. ఇప్పుడు ప్రభుత్వం అన్నట్టుగానే ప్రభుత్వం మెమో నంబర్. 565/ ఎస్ ఇ ఆర్ ఎల్ ఎల్ /ఆ 1/2023, తేది: 07.06.2024 ద్వారా బదిలీలు, పదోన్నతులకు సుగమం చేసింది.ఉపాధ్యాయ అర్హత పరీక్ష లేకుండా పదోన్నతులు, రంగారెడ్డి జిల్లాను మినహాయించి, ఆన్ లైన్ మోడ్ లో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిర్వహిస్తారు. మల్టీ జోన్ 2 లో షెడ్యూల్ ఇలా.....తేది 08.06.2024 నాడు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ పోస్ట్ పదోన్నతి కోసం స్కూల్ అసిస్టెంట్ తత్సమాన కేటగిరీల సీనియారిటీ జాబితాలు, స్కూల్ ఆసిస్టెంట్ల బదిలీ కోసం ఎంటైటిల్ మెంట్ పాయింట్లతో సీనియారిటీ జాబితా, సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలు స్వీకరిస్తారు.

యసిజిటీ తత్సమాన కేటగిరీల వారికి బదిలీ ఉత్తర్వులు జారీ చేయుట.

-పండిట్, పిఈటీ పోస్టుల ఉన్నతీకరణ:

రాష్ట్ర వ్యాప్తంగా 8630 భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా మరియు 1849 పిఈటీలను ఫిజికల్ డైరెక్టర్ గా అప్ గ్రేడ్ చేయుటకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లాలో 211



తెలుగు, 175 హిందీ, 12 ఉర్దూ పండిట్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా, 77 పిఈటీ పోస్టులను ఫిజికల్ డైరెక్టర్ గా ఉన్నతీకరించనున్నారు.

ఈ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సజావుగా సాగితే చాలా మందికి పదోన్నతి అవకాశం కలుగుతుంది. విద్యా శాఖ ఒక గాడిన పడే అవకాశం ఉంటుంది. ఎలాంటి కోర్ట్ కేసులు లేకుండా ఈ ప్రక్రియ ముందుకు పోవడానికి అందరం సహకరిద్దాం

# స్వామి వివేకానంద విగ్రహ భూమి పూజ

**రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు**

**రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు,బిజెపి పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి,బిజెపి పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్ పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వామి వివేకానంద యొక్క ఆశయాలను పాటిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ముఖ్యంగా వారి యొక్క జీవిత జ్ఞానం అనంతమైనదాని ప్రతి యువకుడు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని రాబోయే తరానికి వివేకానంద యొక్క సేవ గుణాన్ని దేశం పట్ల అంకిత భావాన్ని ఈ దేశానికి ఇవ్వడమే గాని దేశం నుంచి ఏది ఆశించకూడదనే పఠాన్ని నేర్పాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాటన్ పల్లి అంజిలయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు,కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్ చౌహన్,బీజేపీ మండల అధ్యక్షులు జెమిలి సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,కమ్మరి మోనాచారి,బుచ్చన్న, ఆంజనేయులు,జాజుల అనిల్,బిజెపి నాయకులు విజయందర్ పటేల్, వెంకటయ్య, నర్సిములు,రాతికింది రాజు, మండల ప్రధాన కార్యదర్శులు హానుమంతు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుడాల వెంకటేశ్,స్థానిక నాయకులు,పూజారి విజయ్ కుమార్,గ్రామస్తులు పోమాల అనంతయ్య,మల్లేశం,కాకి బిచ్చయ్య,ఉప్పు శివకుమార్, ప్రభాకర్,అమర్,సదానంద్,ముసలి బాబు,పులింగ గోపాల్,గుండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు...





# మండలంలో త్రీఫేస్ విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాల్లో త్రీ ఫేస్ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమాచినేని వినిల్ విద్యుత్ అధికారులను కోరారు. శనివారం మండలంలోని ధర్మారం, రేగుంట గ్రామాల్లో పర్యటించిన విద్యుత్ అధికారులు ఏడీఈ తలప్రోలు వేణు, సబ్ ఇంజనీర్ రాజేష్ అక్కడి గ్రామస్తులు, రైతులతో విద్యుత్ సమస్యలపై చర్చించి త్వరలోనే త్రీఫేస్ విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరమాచినేని వినీల్ తో పాటుగా కాక వెంకటేశ్వర్లు ధర్మారం, రేగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా నూకల భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల, కేంద్రంలో వాస్వీక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . వాస్వీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రము వద్ద ఫౌండేషన్ సభ్యులు,నాయకులు, ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రయాణికులకు, ప్రజలకు చల్లని మజ్జిగ, పండ్ల రసాలనుఅందించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్వీక్ ఫౌండేషన్ సేవలు మరువలేనివని అందులో నూకల భాస్కర్ రెడ్డి చైర్మన్ నరేష్ తో కలిసి ప్రజాసేవలో భాగస్వామ్యం అవుతూ, ప్రజా సేవే లక్ష్యంగా వెళుతున్న నూకల భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా శు భాకాంక్షలుతెలియజేస్తున్నామన్నారు .వారు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుని వేడుకుంటున్నట్లుగా తెలియజేశారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల నర్సి రెడ్డి, మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, సద్ది సోమిరెడ్డి,దిడిగె రమేష్, షబ్బీర్, జంగిటి సిద్ధులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కిషన్, వేముల గణేష్, కర్రె నరేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవం లో నృత్య ప్రదర్శన

**ప్రజా గొంతుక దిల్సుక్నగర్:**

బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉత్సవాలు వేదికగా చిన్నారి తోకల సాయి సుప్రీతి నృత్య ప్రదర్శన అంగరంగ వైభవంగా ప్రదర్శించబడింది. ఎంతోమంది ఈ నృత్య ప్రదర్శనకి హాజరు కాగా, చిన్నారి సాయి సుప్రీతికి నాట్య మయూరి పురస్కారం వరించింది. చిన్నారి తల్లిదండ్రులు తోకల సుశీల్ మరియు స్వాతి ఈ నృత్య ప్రదర్శనకి హాజరుకాగా, వేదికని అలంకరించిన పెద్దలు పూజ్యులు విక్కీ మాస్టర్ ఈ పురస్కారాన్ని అందజేశారు. చిన్నారి మేనమామ సిప్స్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆదిత్య కుమార్ గారు హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి పురస్కారాలు తనకి మరెన్నో వరించాలని ఆశీర్వదించారు.



# చెత్తచెదరని వేసిన పట్టించుకున్న నాధుడే లేరాలి





**వై ఎస్ ఆర్ సి పి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ దప్పు రాజు**

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 08**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని చిట్కూలు వెళ్లే దారి పక్కన ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ దగ్గర ప్రజలు తాగే మంచినీరు మంజీరా వాటర్ సంపు ప్రతి ఊరికి అక్కడినుండే సరఫరా చేయడం జరుగుతుంది దాని దగ్గర రాత్రిపూట చెత్తాచెదారాన్ని ఎవరు పడితే వారు అక్కడ చెత్త వేయడం జరుగుతుంది వర్షాకాలం కావడంతో చెత్త చెదారం వాటర్ కొంచెం కూడా ఎక్కడైనా లీకేజీ ఉంటే అందులోకి వెళ్లి వాటర్ కలుషితం కావడం దానివల్ల ప్రజలు ఇబ్బందిపడి రోగాల బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి అధికారులు రోజు వాటర్ వదిలేవారు చూడటం లేదా మరేం చేస్తున్నారు అర్థం కావడం లేదు అధికారులు దానినీ పట్టించుకోని అక్కడ కంచే ఏర్పాటు చేయాలి త్రాగునీటి కలుషితం కాకుండా చూడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ రాష్ట్ర నాయకులు ప్రభుత్వ అధికారులను కోరారు

# రైతుల శ్రేయస్సు కోసం అనేక దివ్య క్షేత్రాల నుండి మట్టిని సేకరించిన పూజారి .



**ప్రతి రైతు బాగుండాలని 32 రోజులుగా కఠోర దీక్ష.**

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

ఆయన ఓ సాధారణ పూజారి,సమాజం కోసం ప్రతి నిత్యం శ్రమించే మహర్షి డా. కృష్ణ చైతన్య స్వామి.రైతులు బాగుండాలని గత కొన్ని సంవత్సరాలనుండి మృగశిర కార్తె నాడు అనేక దివ్య క్షేత్రాల నుండి మట్టిని సేకరించి ఆ మట్టికి ప్రత్యేక పూజలు చేసి రైతులకు ఏరువాక పౌర్ణమి నాడు అందించి వారికి మంచి పంటలు పండాలని దీవిస్తున్నారు ఈ కృష్ణ చైతన్య స్వామి, ఈసందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ రైతు బాగుంటే లోకంబాగుంటుందని అందుకే ప్రతి సంవత్సరం రైతు శ్రేయస్సు కొరకు మృగశిర కార్తె నుండి ఏరువాక పౌర్ణమి వరకు పుణ్యక్షేత్రాల నుండి తెచ్చిన మట్టికి ప్రతిరోజు భూవరాహ పూజ చేసి ఆ మట్టిని ఏరువాక పౌర్ణమి నాడు రైతులకు అందజేస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం లక్షల మంది రైతులకు ఈ దివ్య ప్రసాదాన్ని అందించాలని నృసింహ సేవా వాహిని ఆకాంక్ష,ఎందుకంటే ఈ మధ్య కాలంలో రైతన్నల ఘోస వర్ణనాతీతంగా ఉన్నదని పంటలు పండక ఒకరు పండించిన ఆ కొద్ది పంటలకు సరైన గిట్టుబాటు ధరలు రాక ఆర్థిక ఇబ్బందులతో మరొకరు ఇలా ఎంతో మంది రైతన్నలు పంట పొలంలోనే ప్రాణాలు వదులుతున్నారని ఇకమీదట రైతన్నల కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని,రైతుకు మంచి రోజులు రావాలని రైతే రాజు అన్న నినాదం నిజం కావాలని నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ఈ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి,శ్రీధర్ శర్మ,అర్చకులు, నరసింహ సేవా వాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తచెదరని వేసిన పట్టించుకున్న నాధుడే లేరాలి

**వై ఎస్ ఆర్ సి పి ఉమ్మడి మెదక్**

**జిల్లా మాజీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ దప్పు రాజు**

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 08**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని చిట్కూలు వెళ్లే దారి పక్కన ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ దగ్గర ప్రజలు తాగే మంచినీరు మంజీరా వాటర్ సంపు ప్రతి ఊరికి అక్కడినుండే సరఫరా చేయడం జరుగుతుంది దాని దగ్గర రాత్రిపూట చెత్తాచెదారాన్ని ఎవరు పడితే వారు అక్కడ చెత్త వేయడం జరుగుతుంది వర్షాకాలం కావడంతో చెత్త చెదారం వాటర్ కొంచెం కూడా ఎక్కడైనా లీకేజీ ఉంటే అందులోకి వెళ్లి వాటర్ కలుషితం కావడం దానివల్ల ప్రజలు ఇబ్బందిపడి రోగాల బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి అధికారులు రోజు వాటర్ వదిలేవారు చూడటం లేదా మరేం చేస్తున్నారు అర్థం కావడం లేదు అధికారులు దానినీ పట్టించుకోని అక్కడ కంచే ఏర్పాటు చేయాలి త్రాగునీటి కలుషితం కాకుండా చూడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ రాష్ట్ర నాయకులు ప్రభుత్వ అధికారులను కోరారు



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను సన్మానించిన తుప్పతి శ్రీనివాస్



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లాబచ్చన్నపేట పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న గెలుపు చరిత్రాత్మకం అని, తీన్మార్ మల్లన్న ను హైదరాబాద్ లోని అయన కార్యాలయం లో తీన్మార్ మల్లన్న అనుచరుడు, తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం ఎమ్మెల్సీ గా గెలిచిన తీన్మార్ మల్లన్నను శాలువా తో సన్మానించడం జరిగింది,అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న నిత్యం ప్రజల సమస్యలే ఎజెండా గా కొట్లాడుతూ అనేక అక్రమ కేసులను ఎదుర్కొని జైలుకు సైతం వెల్లాడని, ప్రజా నేత గా నేడు మల్లన్న విజయం సాధించడం మంచి పరిణామం అని,తీన్మార్ మల్లన్న కు ఓటు వేసిన ప్రతి పట్టభద్రునికి ధన్యవాదాలు అని అయన అన్నారు.. కార్యక్రమం లో తీన్మార్ మల్లన్న టీం ములుగు జిల్లా ఇంచార్జి అచ్చునూరి కిషన్ తదితరులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుపై ఆనందం

# వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల సంబరాలు జరుపుకున్నారు టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ.

ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందడం చాలా ఆనందంగా ఉంది అన్నారు, తీన్మార్ మల్లన్న విజయంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందన్నారు. అందరి సమిష్టి కృషి, సహకారంతోనే మల్లన్నకు ఈ విజయం దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల క్షేత్రస్థాయి ప్రచారంతో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఎంతో శ్రమించారని కొనియాడారు. పట్టభద్రుల, నిరుద్యోగుల ఆశయాలు అవసరాలకు అనుగుణంగా మల్లన్న పనిచేస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు 30,000 ఉద్యోగాలు ఇచ్చి గౌరవించిందన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేశాయని అన్నారు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఇంటికి తిరిగి ఓట్లు వేయించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు సేవాదళ్



అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ పత్తేపరపు సంగయ్య పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లుబొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజుమైలవరపు చక్రి, ఆదిమూలం శ్రీనివాసరావు దూదేకుల జానీ మొదలగువారు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు సబితా ఇంద్రారెడ్డి



తెలుగు ప్రజలపై చెరగని ముద్ర
రామోజీరావు::: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//(చిక్కిరి శ్రీకాంత్)

మీడియా, సినిమా,వ్యాపార,విద్య రంగాలలో తనదైన చెరగని ముద్ర వేసిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం రామోజీ ఫిల్మ్ సిటీ లో ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు పార్థీవదేహం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి సబితా ఇంద్రారెడ్డి నివాళులు అర్పించారు.రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అన్నారు. మృతి వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని విచారం వ్యక్తం చేశారు.సాధారణ వ్యక్తిగా జీవనం ప్రారంభించి స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ అతిపెద్ద వ్యాపారవేత్త గా ఎదిగారన్నారు. తాను ఏర్పాటు చేసిన వివిధ సంస్థల ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. పాత్రికేయ సమాజానికి ఒక దిక్సూచిగా ఈనాడు పత్రిక ద్వారా ఉన్నత ప్రమాణాలు పాటించారన్నారు. ప్రపంచంలోని తెలుగు ప్రజలంతా గర్వపడే విధంగా ఎంతో అద్భుతమైన ఫిల్మ్ సిటీ ని నిర్మించిన ఘనత కూడా రామోజీరావుకే దక్కుతుందన్నారు. ప్రజాహితం,సమాజహితం కోసం కృషి చేసిన రామోజీరావు మృతి ఒక్క తెలుగు ప్రజలకే కాకుండా దేశానికి కూడా తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారితో పాటు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ,జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే....



ఆలింపూర్ లో తీన్మార్ మల్లన్న గెలుపు సంబరాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లాబచ్చన్నపేట మండలం లోని, ఆలింపురం గ్రామంలో ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికలలో ఎంపీగా చామాల కిరణ్ కుమార్ రెడ్డి నీ మన గ్రామంలో 234 ఓట్లు మెజారిటీగా అదేవిధంగా బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం రెండు లక్షల ఇరవై వేల పైచిలుకు మెజారిటీతో గెలవడంతో నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలో తీన్మార్ మల్లన్న గెలవడంతో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాకాల కర్ణాకర్, ఉపాధ్యక్షులు పాపయ్య, యాదగిరి, ప్రధాన కార్యదర్శి నాగోల్ మీరా, సీనియర్ నాయకులు పెదపాటి కరుణాకర్ రెడ్డి, మంతాపురి రాములు, ఎండి నజీర్, పరమేష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పారుపల్లి సంపత్, నాయకులు శీను, గుంశాలు భాస్కర్ రెడ్డి ,రాజు రెడ్డి, ఎండి వసీం, శాంతయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈ నెల 9న ఉదయం 10 గం:ల లోపు పరీక్షా కేంద్రంలో ఉండాలి

– జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల కలెక్టరేట్ నస్పూర్: జిల్లాలో ఈ నెల 9వ తేదీన జరుగనున్న (గూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 10 గం:ల లోపు పరీక్ష కేంద్రంలో ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 గం:ల నుండి మధ్యాహ్నం 1 గం:ల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 గం:ల నుండి 10 గం:ల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గం:ల తరువాత పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని, అభ్యర్థులు హాల్‌టిక్కెట్లను టి.జి. పి. ఎస్.సి. వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులకుఅందించే వ్యక్తిగత ఓ. ఎం. ఆర్. షీట్లపై సంబంధిత అభ్యర్థుల వివరాలు ముద్రించి వస్తాయని, అట్టి వివరాలతో పాటు, పరీక్ష నియమ, నిబంధనలను సరి చూసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు పాటించవలసిన నియమాలను హాల్‌టిక్కెట్‌లపై కూడా ముద్రించడం జరిగిందని, అభ్యర్థులు ఈ నియమాలను తెలుసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో 9.30 గం:లకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభించడం జరుగుతుందని, బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వకుండా ఏ అభ్యర్థి కూడా పరీక్ష కేంద్రం నుండి బయటకు వెళ్ళరాదని, ఒకవేళ వెళ్ళినట్లయితే అట్టి అభ్యర్థి ఓ.ఎం.ఆర్. షీట్ పరిగణలోకి తీసుకోబడదని, బయోమెట్రిక్ తీసుకునేందుకు అభ్యర్థుల చేతివేళ్ళ పై ఎలాంటి మెహందీ, తాత్కాలిక టాటూస్, ఇతరత్రా ఉండరాదని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు (కాలిక్యులేటర్, పేజర్, ట్యాబ్‌లెట్లు, పెన్‌డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మ్యాథమెటికల్ టేబుల్స్, లాగ్‌బుక్స్, లాగ్ టేబుళ్ళు, వ్యాలెట్, హ్యాండ్‌బ్యాగ్, జోలాస్, పౌచెస్, వైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చాట్స్, లూస్‌షీట్స్, జువెల్లరీ, ఇతర ఉపకరణాలు, రికార్డింగ్ పరికరాలు మొదలగు) ను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, అభ్యర్థికి సంబంధించిన వస్తువులను భద్రపరచేందుకు ఎలాంటి సౌకర్యం కల్పించడం జరుగదని తెలిపారు. ప్రతి అరగంటకు ఒకసారి సమయాన్ని తెలియజేసేలా గంట మోగించడం జరుగుతుందని, అభ్యర్థులు ఇన్విజిలేటర్ల ద్వారా సమయాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట బ్లూ / బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నుతో పాటు ప్రభుత్వంచే జాదీ చేయబడిన ఏదైనా ఒక ఫొటో గుర్తింపు కార్డు (పాస్‌పోర్ట్, పాన్‌కార్డు, ఓటరు కార్డు, ఆధార్‌కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, (డ్రైవింగ్ లైసెన్స్ ఇతరత్రా) తీసుకురావాలని, క్రొత్తగా దిగిన పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో హాల్‌టిక్కెట్‌పై అతికించాలని తెలిపారు. హాల్‌టిక్కెట్‌పై ఫొటో సరిగా లేనట్లయితే టి. జి. పి. ఎస్.సి. వెబ్‌సైట్‌లో ఉంచిన అండర్ టేకింగ్ నమూనా తీసుకొని 8 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలపై గెజిటెడ్ అధికారుల సంతకం / ఆఖరుగా చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకం తీసుకొని రావాలని తెలిపారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు

చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, చెవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి, సహాయం కొరకు ప్రత్యేక

హెల్ప్‌లైన్ నం.08736-250500 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## రామోజీరావు కు ఘన నివాళులర్పించిన టీడీపీ పార్టీ



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శనివారం రోజున రామోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల టీడీపీ పార్టీ నివాళులర్పించడం జరిగినది. రామోజీరావు పత్రికా రంగంలో విశిష్ట సేవలందించి భారతదేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న మహా వ్యక్తి జర్నలిజం,చలనచిత్ర రంగంలో ప్రాంతీయ ఛానల్ ఈటీవీ రంగంలో ప్రపంచములోనే ప్రఖ్యాతి పొందిన మహానేత, వ్యక్తి వారి మరణం తెలుగు రాష్ట్రాలకి కాకుండా భారతదేశానికి కూడా తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు శ్రీ బడుగు లక్ష్మయ్య గారు చౌటుప్పల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ నల్ల పర్వతాలు యాదవ్ బొమ్మిరెడ్డి మల్లారెడ్డి సుంకరి జంగయ్య గౌడ్ యాట వెంకటేశం ముత్యాల పాపిరెడ్డి పోలోజు గోవిందా చారి కృష్ణ తేజ క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

## ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో చేరండి



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

బడి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలని ప్రభుత్వము విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని జమ్మికుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సుధాకర్ కోరినారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే చేయడం జరిగింది. తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన ఉన్నదని తమ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు సంసిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వం ఉచితంగా రెండు జతల దుస్తులు మరియు పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తుందని మా పాఠశాలలోఅన్ని సౌకర్యాలతో కూడిన సైన్స్ ల్యాబ్,డిజిటల్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులకు అందుబాటులో గ్రంథాలయ పుస్తకాలు అందుబాటులో ఉంటాయాని తెలిపారు.విద్యార్థులను మన పాఠశాలల్లో చేర్పించి వారికి మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని వారు కోరినారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీషు,రమేషాచార్య, వెంకటేశ్వర్లు, సారయ్య, భాగ్యలక్ష్మి, రమాకుమారి, రమాదేవి, అవినాష్, ఐలయ్య, సారంగపాణి, రేణుక మరియు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ నిర్వహించిన వ్యవసాయ అధికారి



ప్రజా గొంతుక/ కేసముద్రం /జూన్/ 8

కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న కేసముద్రం టౌన్ లోని పలు విత్తన దుకాణాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా వారు విత్తన రిజిస్టర్లు మరియు స్టాక్ బుక్కులు స్టాక్ బోర్డులు , కంపెనీ పీసీలు గోడౌన్లో స్టాకు నిలువలు తనిఖీ నిర్వహించడం జరిగింది, ప్రతి డీలరు విధిగా ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ మరియు స్టాక్ బోర్డులు అప్డేట్ చేసుకోవాలని వారు సూచించడం జరిగింది, అనుమతి లేని విత్తనాలు ఎవరైనా డీలర్లు అమ్మినట్లయితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు డీలర్లకు సూచించారు, ప్రతి డీలరు విధిగా రైతుల వారి స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని వారు కోరారు

## లోక్ అదాలత్ లో 1605 కేసులు పరిష్కారం...




ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ ల్లో రాజీ చేయదగిన 1605 కేసులు పరిష్కరించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. వీటిలో క్రిమినల్ కేసులు 1588,సివిల్ 3, మోటారు ప్రమాద పరిహారం కేసులు 14 పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఫ్రీ లిటిగేషన్ కేసులు 53వేల 33 కేసులు పరిష్కరించినట్లు అందులోని ప్రతి వాదులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు.

# లోక్ అదాలత్ లో కన్న కూతురును అక్కున చేర్చుకున్న తండ్రి...

– ప్రధాన న్యాయమూర్తి డాక్టర్. డి .హేమంత్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లాలో వున్న అన్ని న్యాయస్థానాల యందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్. డి .హేమంత్ కుమార్ తెలిపినారు శనివారం జరిగిన లోక్ అదలాటలో జరిగిన లోక్ అదాలత్ లో కే .స్వప్న రాని, సీనియర్ సివిల్ జడ్జి , పెదపల్లి , ఎన్.శ్రీనివాస్ , కోరండ్ల సంకీర్తన , లీగల్ ఎయిడ్ కౌన్సెల్ మెంబెర్స్, కే.వాసు, జనరల్ సెక్రటరీ, బార్ అసోసియేషన్, సి.సత్యనారాయణ రెడ్డి, సీనియర్ కౌన్సెల్, రమా దేవి, బి.సంతోష్ అండ్ మార కిషోర్ లోక్ అదాలత్ సభ్యులు, న్యాయ వాదులు, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా కు సంబందించిన ఆఫీసియల్స్ , యూనియన్ బ్యాంకు కు సంబందించిన ఆఫీసియల్స్ , బి.ఎస్.ఎన్.ఎల్ ఎంప్లాయిస్, అలాగే శ్రీ గాయత్రి డిగ్రీ కాలేజీ కు సంభించిన లెక్చరర్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, కక్షిదారులు ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ, రాజి పడే కేసులు కానీయండి రాజీ కాకుండా కేసులు కనివండి వారికీ ఉచిత న్యాయ వాదిని మా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు వచ్చి ఒక విన్నపంను ఇచ్చినట్టైతే మా సంస్థ మీకు న్యాయ వాదిని నియమిస్తుంది చెప్పినారు. రెవెన్యూ కేసులు కానీయండి వేరే ఇతర ఏవైనా కేసులు కానివిండి ఇరు పక్షాలు వచ్చి మేము రాజీ పడినాము సర్ మా కేసును లోక్ అదాలత్ పంపండి అని చెపితేనే మేము లోక్ అదాలత్ లో రాజి చేస్తామని తెలిపినారు అలాగే శనివారం జరిగిన లోక్ అదాలత్ లో కన్నా కూతురును అక్కున చేర్చుకున్న తండ్రిని చేసి అందరి కళ్ళు చెమర్చాయి కేసు పూర్వాపరాలను చేసినట్టయితే గుండ్లపల్లి గ్రామం గంగారాం మండల్ చెందిన గుడ్ల సతీష్ కు రాంపల్లి చెందిన కన్నం రమ్య తో 2016లో వేరు ఇద్దరి మ్యారేజ్ జరిపించారు వీళ్ళిద్దరికీ ఒక పాపా గుండ్ల నందికి ప్రస్తుతం (8) పాపా పుట్టిన తర్వాత పాపా తల్లిఅనారోగ్యం కారణముగా చనిపోయింది. తరువాత కుటుంబ కలహాల కారణముగా వాళ్ళ పాపా అమ్మమ్మ దగ్గరనే ఉంటుంది. పాపా వాళ్ళ నాన్న జిల్లా కోర్టులో తన కూతురును కస్టడీ కి ఇప్పించాలని పిటీషన్ వేశారు తరువాత జిల్లా న్యాయ




మూర్తి శనివారం ఇరి కుటుంబాలని పిలిపించి వాళ్ళిద్దరి మధ్య రాజీ కుదుర్చి ఇరి కుటుంబాలని ఒకటి చేసారు అలాగే పాపను కూడా కన్నా తండ్రికి శాశ్వతంగా పాపా అమ్మమ్మ వాళ్ళు అప్పగించడానికి అంగీకారం తెలిపారు పాపను అక్కున చేర్చుకున్న తండ్రిని చేసి అక్కడ వున్నా అందరి కళ్ళు చెమ్మగిల్లాయి అలాగే ఒక ఛేక్యూ బౌన్స్ కేసు 2019 ఇయర్ లో కూడా నేడు రాజీ మార్గం ద్వారా పరిష్కరించబడింది మరియు పరిహారం క్రింద 6 లక్షల రూపాయలు చెల్లించబడ్డాయి శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 20, 746 కేసు లను రాజి మార్గ ద్వారా పరిష్కరించబడ్డాయి. ఇందులో పెద్దపల్లి కి చెందినవి 694, గోదావరిఖని కి చెందినవి 704, మంథాని కి చెందినవి 269 మరియు సుల్తానాబాద్ కు చెందినవి 106, అలాగే ఎలక్ట్రిసిటీ కి సంబదించిన 34 కేసు లు, ట్రాఫిక్ చల్లని ద్వారా 18, 924 కేసులు, సైబర్ క్రైమ్ కు సంబదించిన 13 కేసులు పరిష్కరించబడ్డాయి మరియు పరిహారం క్రింద మొత్తం 1,08,63,738. చెల్లించబడ్డాయని తెలిపినారు.

# వాహనాలను దొంగిలించే ముఠాను అరెస్ట్ చేసిన వన్ టౌన్ పోలీసులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మూడు ఆటోలు,ఒక కారు మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శనివారం ఉదయం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడం తో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు. కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది. ఈ ముఠాలో వి.ఎం బంజరు, పెనుబల్లికి చెందిన గోపి, శ్రీను అను వ్యక్తులు విద్యానగర్ కాలనీ,చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు. వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు,శివరాం, కొటయ్య, గద్దల శివ, లక్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటో లను, బైకు లను, కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు.ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు. వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు.వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుండి ఒక



కారు, మూడు ఆటోలు,ఒక బైకును స్వాదీనం చేసుకోవడం జరిగింది. అని తెలిపారు.

## సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు

–ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

నిమారంగంలో, మీడియారంగంలోఅనూహ్యమైనటువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీరావు మరణం మీడియా రంగానికిబీ అటు సిని రంగానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు 1974లో ఈనాడు పేపర్ ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని ఆయన అన్నారు తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి, తెలుగు వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఉషా కిరణ్ మూవీస్ ను స్థాపించి ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర వేశారు మన రామోజీరావు

1000 పదాల కన్నాఒక దృశ్యం మిన్న అని భావించిన ఆయన 1995లో ఈటీవీని ప్రారంభించి 2003లో ఈటీవీ 2...24 గంటల వార్త ప్రసారాలను ప్రజలకు అందించారని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా రామోజి రావు మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

## పైలాన్ పార్క్ ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో గల పైలాన్ పార్క్ ను సందర్శించారు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నూతనంగా నిర్మించిన వాటర్ ఫౌంటెన్ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. పార్కులో ఇంక నిర్మించాల్సినటు వంటి వసతులను తక్షణమే ఏర్పాటు చేసి నిరుపయోగంగా ఉన్నటువంటి వాటిని పార్క్ లోని సందర్శకులకు అనుగుణంగా అమర్చాలని అధికారులను ఆదేశించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్,నాయకులు చింతల సాయిలు, మరియు వార్డు నాయకులు,ప్రముఖులు మరియు సందర్శకులు పాల్గొనడం జరిగింది.

## క్రీడా రంగంలో మంచిర్యాల జిల్లాను ముందంజలో ఉంచాలి



– జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్,

మంచిర్యాల్ కలెక్టరేట్, నస్పూర్: క్రీడా రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి మంచిర్యాల జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రీన్‌సిటీలో గల మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్‌తో కలిసి ప్రారంభించి బ్యాడ్మింటన్ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా రంగంలో తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. జిల్లా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొని ఉత్తమ (ప్రతిభ కనబచిరి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ
స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్, ముఖ్య సలహాదారు గాజుల ముఖేష్‌గౌడ్, కోశాధికారి సత్యపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి రమేష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల గోస పట్టించుకోరా



పది నెలలు గడుస్తున్న ఇంతవరకు జీతాలు రాలేవు
కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన
ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వచ్చేలా చూడాలి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు పది నెలలు గడుస్తున్న ఇంతవరకు జీతాలు రాలేక నానా అవస్థలు పడుతున్నామని గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళన చేపట్టి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలకు కూడా చేసిన పనికి జీతాలు రాలేక అప్పులు తెచ్చుకొని కుటుంబ జీవనం గడుపుతున్నామని అన్నారు.గ్రామం పరిశుభ్రంగా ఉండాలి అంటే పంచాయతీ కార్మికులు కన్న మురికిని ఎత్తి ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి మాకు వెంటనే ప్రతి నెల జీతాలు వచ్చేలా చూడాలని వేడుకున్నారు.వీరికి మద్దతుగా గ్రామ పెద్దలు కూడా నిలిచారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు గుండుమల్ల వెంకటయ్య,ఏర్పుల నర్సమ్మ, గుండుమల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న కి శుభాకాంక్షలు తెలియజేసిన మిర్యాలగూడ బి.సి సంఘం,మరియు ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి// నల్గొండ జిల్లా// మిర్యాలగూడ//

నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికలలో విజయం సాధించిన తీన్మార్ మల్లన్నకి మిర్యాలగూడ పట్టణం లో బి.సి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ని ముఖ్య అతిధిగా ఆహ్వానించి వారిని శాలువతో సన్మానించి వారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకై నిస్సహాయిల పక్షాన పోరాడిన తీన్మార్ మల్లన్న పైన ఎన్ని కుట్రలు, గోబెల్స్ ప్రచారం చేసిన ప్రజల గుండెల్లో మల్లన్న స్థానాన్ని చేరపలేకపోయారు అని మల్లన్న కి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గదగొని మహేష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు,కొర్రాపిడత సురేష్ యాదవ్ ,బీసీ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజక వర్గ అధ్యక్షులు,బి.సి సంఘం నాయకులు కాతోజు వినోద్ కుమార్ చారి, శ్రీకాంత్, శరత్, నాగేందర్, కృష్ణ,మహేష్, రాజు,మన్నెం కోటి,మోకారల అనిల్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపిటిసి ని పరామర్శించిన మండల వివిధ పార్టీల నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ జూన్ 8

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని కప్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు ముశ్రీఫా ఆశన్న గారికి వారం రోజుల క్రితం స్ట్రోక్ వచ్చి హైదరాబాద్ లో నిమ్స్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకొని డిచ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా ఈరోజు మండల నాయకులు అందరం పార్టీలకు అతీతంగా అన్నను పరామర్శించి ఆరోగ్యం పరంగా జాగ్రత్తగా ఉండాలని మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మాజీ జెడ్పిటిసి జంగాల వెంకటయ్య. మాజీ ఎంపిటిసి కుందేటి కిష్టయ్య. సీనియర్ నాయకులు మల్కన. మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య. గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుమ్మడాల చెన్నప్ప. కొండాపూర్ చెన్నప్ప. హస్నాబాద్ వెంకటయ్య. వెన్నచెడ్ అజిలయ్య. ముశ్రీపాప నర్సింలు. రంగారెడ్డిపల్లి వివేకనంద. సల్కర్ పేట్ నాగరాజు. వెంకటయ్య. మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా ఘనవిజయం



### హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన వనపర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

ఉమ్మడి నల్గొండ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించడం జరిగింది ఈ సందర్భంగా వనపర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్నకు రాజీవ్ చౌరస్తాలలోని పాలిటెక్నికల్ కళాశాల ముందు కేక్ కట్ బాణాసంచారాలు పేల్చి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న జర్నలిస్టుగా గత ప్రభుత్వం లో అవినీతి పాలనపై పోరాటం చేసి ఎన్నో కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి అనేకమైన అవమానలకు గురైన కూడా పట్టు వీడని విక్రమార్కుడిలా నిరంకుశ పాలన అంతం అంత మొందించడంలో కీలక పాత్ర పోషించారు దీనిని గుర్తించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశాన్ని కల్పించింది ఈ అవకాశాన్ని ఛాలెంజ్గా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజల తీన్మార్ మల్లన్న గా గుర్తింపు పొంది ఎమ్మెల్సీగా ఘనవిజయాన్ని సాధించడం జరిగిందని ఒక జర్నలిస్టు రాజకీయాల్లో రాణించి విజయాన్ని అందుకున్నందుకు వనపర్తి ప్రెస్ క్లబ్ తరఫున హృదయపూర్వక అభినందన తెలియజేస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో స్వామి పవన్ రవి శేఖర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## అక్షర యోధుడు రామోజీరావు కు నివాళులు అర్పించిన టిడబ్ల్యూజేఎఫ్. హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ.



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం కన్నుమూశారు. ఈ నెల 5న గుండె సంబంధిత సమస్యలతో ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని తరలించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామోజీరావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, అయిత. రాధాకృష్ణ, లు నియోజకవర్గం పాత్రికేయుల పక్షాన గణ నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటని కింది స్థాయి నుండి అనేక ఒడిగడుగులు ఎదుర్కొని పత్రికారంగాన్ని, సినీ పరిశ్రమను స్థాపించి పత్రిక రంగంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారని అన్నారు. పత్రికా రంగానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పత్రికా రంగంలో వారు లోని లోటు ఎవరు తీర్చలేనిది అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ,వ్యక్తిగత ఆర్థిక సహాయం



### - అందించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని అడవికేశ్వపూర్ గ్రామానికి చెందిన జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్ తల్లి మల్లమ్మ ఇటీవల మరణించారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత గృహానికి వెళ్లి అశోక్ ను పరామర్శించి రూ.5 వేలు రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బన్సిలాల్ నాయక్,మండల కాంగ్రెస్ సెక్రటరీ, మాజీ సర్పంచ్ నరేందర్ యాదవ్, మాజీ మండల అద్యక్షుడు మహేందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు బాణోతు భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొరబ్ మధు గుప్త, యానాల సిద్దారెడ్డి, చంద్రయ్య,యూత్ నాయకులు బత్తిని నిఖిల్,రమేష్,ఉదయ్,రవి తదితరులు పాల్గొన్నారు.

### పేద, మధ్య తరగతికి విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో

# వచ్చే మార్చిలోగా నిర్మాణం పనులు పూర్తి చేస్తాం

### - హాజిపూర్ మండలం గుడిపేటలో మెడికల్ కాలేజీ
### - మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్,

మంచిర్యాల నియోజకవర్గం: మంచిర్యాల నియోజక వర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని మంచిర్యాల శాసనసభ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం కాలేజ్ రోడ్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి మరియు హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న మెడికల్ కాలెజి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతున్నానని తెలిపారు. అందులో భాగంగా మంచిర్యాల లో వైద్య రంగంకు ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. మార్కెట్ కార్యాలయంలో నిర్మిస్తున్న ఆసుపత్రి వచ్చే మార్చి నాటికి పూర్తవుతుందని అన్నారు. అనంతరం 350 పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఐబీ స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి, జనరల్ ఆసుపత్రిలో పడకలు పెంచడం వల్ల భవిష్యత్తు లో పీజీ మెడికల్ కాలేజ్ వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ధీంతో మంచిర్యాల లో మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఉన్నత విద్య స్థానికంగా అందించడానికి కృషి చేస్తానని ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు.






# ప్రజా గొంతుక, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'కు హార్థిక శుభాకాంక్షలు

### - తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, అచ్చునూరి కిషన్.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు జూన్ 8: హైదరాబాద్'లో క్యూ న్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం క్యూ న్యూస్ కార్యాలయంలో క్యూ న్యూస్ కో %ఙ% యాంకర్ సుదర్శన్ గౌడ్, మేనం శ్యాం తో కలిసి, ఎమ్మెల్సీ గా విజయ ఢంకా మోగించిన తీన్మార్ మల్లన్న గెలుపు లో భాగంగా క్యూ న్యూస్ ఆఫీస్ లో కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు చేసుకో వడం జరిగింది.ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.పట్టభద్రుల ఆశయాలు నెరవేర్చే విధంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పెద్దల సభలో మీ గొంతుక గా నిలిచి, మీ సమస్యల సాధనకై కృషి చేస్తారని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ సీనియర్ నాయకులు తుప్పతి శ్రీనివాస్, వనపర్తి జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు దండే విజయ్ యాదవ్, మచ్చ సందీప్, బండారి ప్రవీణ్, శంకబుద్ధి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.ఎం.పి ల మీద ఎన్.ఎం.సి దాడులను ఆపాలి

–ఆర్.ఎం.పి,పి.ఎం.పి ల బ్రతుకు భరోసా నిరవధిక నిరాహార దీక్షకు తరలిన నర్మెట్ట మండల ఆర్.ఎం.పి లు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఆర్.ఎం.పి ల మీద ఎన్.ఎం.సి దాడులకు నిరసనగా 3వ రోజు జనగామ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్ష శిభిరంలో నర్మెట్ట మండల ఆర్.ఎం.పి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్.ఎం.పి,పి.ఎం.పి మీద ఎన్.ఎం.సి దాడులను ఆపాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మేము పనిచేస్తున్నాం అని,ఏండ్ల నుండి వృత్తిని నమ్ముకొని ప్రజలకు సేవ చేస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయవద్దు అన్నారు.గతంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఆర్.ఎం.పి లకు ట్రైనింగ్ ఇచ్చారు అని అయన మరణానంతరం అది పెండింగ్ లో ఉండిపోయింది అని అన్నారు.428 జీవో ప్రకారం ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ లు ఇవ్వాలన్నారు.గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసునూరి సత్య నారాయణ,ప్రధాన కార్యదర్శి మంతెన రమేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ రామ కృష్ణ,నర్మెట్ట మండల అధ్యక్షులు బుశెట్టి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఎండీ షబ్బీర్,ఈసీ మెంబర్ ఎదునూరి రాజు,సకినాల




పోశెట్టి,గుంటిపల్లి రాజు,రామకృష్ణ,రవీందర్, కోటేశ్వర్,కృష్ణ మూర్తి, పాండురంగం,శ్రీనివాస్, రమేష్,యాట క్రాంతి కుమార్, రమేష్,కుమార్,చందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖాల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

**వికలాంగుల చట్టాలు అమలులో కేంద్ర ప్రభుత్వ%శీ% విఫలం.**

**నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమం**

**జులై 14,15 తేదీల్లో రంగారెడ్డి 3వ జిల్లా మహాసభలు**

ప్రజా గొంతుక /షాద్ నగర్

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,

వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ%శీ% విఫలం చెందిందని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని %చీూ=ఙ% జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగ రెడ్డి హెచ్చరించారు .

ఈ రోజు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ర చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జరిగింది

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 8 ఏండ్లు అవుతున్న నేటికీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలకు ఎందుకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఉందని, దాన్ని అమలు చేయడం లేదన్నారు, మెంటల్ హెల్త్ కేర్ చట్టం 2017 ను వెంటనే అమలు చేసి ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హోమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రస్ట్ ప్రకారం అంటీజం, సెరిబ్రల్ పాల్సి, వైకాల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.2016 %ౖాణ%, నేషనల్ ట్రస్ట్ లకు చీఫ్ కమిషనర్స్ నియమించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.2011నుండి వికలాంగుల పెన్షన్ కేవలం 300 రూపాయలే ఇస్తున్నారని, నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.





జూలై 23,24 తేదీల్లో జిల్లా తృతీయ మహాసభలు

జూలై 14,15 తేదీల్లో %చీూ=ఙ% రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలు షాద్ నగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని ,తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని అన్ని మండలాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. మహాసభల్లో జిల్లాలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.స్వయం ఉపాధి కోసం నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సహాయక పరికరాలు వెంటనే పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు చేవెళ్ల డివిజన్ కమిటీ ఎన్నికఅధ్యక్షులు: బోడ శ్రీనివాస్ కార్యదర్శి: ఎర్రవల్లి నాగేష్ ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి. జెర్కోని రాజు, కోశాదికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్ సహాయ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు చేకూరు శేఖర్ గౌడ్, నాయకురాలు ఆబ్బే సంతోష, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావు మృతి కి రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సంతాపం

- ఘనంగా నివాళులర్పించిన రాజేంద్రనగర్ జర్నలిస్టులు

ప్రజా గొంతుక /శంషాబాద్

పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహానీయుడు రామోజీరావు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో అరాంఘర్ చౌరస్తాలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు

మృతి తెలుగు సమాజానికి తీరని లోటు. ప్రజా పక్షపాతిగా, జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతతో పని చేసిన రామోజీ నేటి తరానికి మార్గదర్శి. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటునని తెలిపారు.రామోజీ అస్తమయంపై వారి కుటుంబ సభ్యులకు, సానుభూతిని తెలియజేశారు.రామోజీరావు సేవలను ఎప్పటికీ మర్చిపోలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ స్థానిక జర్నలిస్టులు కిరణ్, భుజంగ రెడ్డి, విజయ్, తిరుమలేష్, శివచరణ్ గౌడ్, నరసింహ, సతీష్, లక్ష్మణ్, పాల్గొన్నారు...



## మృతుల కుటుంబాలను పరామర్శించిన, రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు జూన్ 8: ములుగు మండలం పట్టణ కేంద్రానికి చెందిన గాదె లక్ష్మి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వర్యులు సీతక్క.

ములుగు గ్రామ పంచాయితీ కార్మికుడి గా పని చేస్తూ, ఇటీవలే రోడ్డు జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించిన బలుగురి సారయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించి సారయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క.అదే విధంగా ములుగు మండలం ఇంచేర్ల గ్రామానికి చెందిన కోరండ్ల నర్సింహ రెడ్డి ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకే పట్టం కట్టిన ప్రజలు



## -తీన్మార్ మల్లన్న గెలుపుతో తమ్మడపల్లి లో సంబరాలు. మిఠాయిలు పంచి టపాసులు కాల్చిన కాంగ్రెస్ కార్యకర్తలు.

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

ప్రజా పాలనకే పట్టం కట్టిన ప్రజలు ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం అని , తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు మట్టి బాల్ రాజ్ అన్నారు. ఇటీవల ఎంపీ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడంతో అలాగే ఉమ్మడి వరంగల్,నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘనవిజయం సాధించడంతో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసిటపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి గా చామల కిరణ్ కుమార్ ని , ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు గెలిపించిన, గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు, ఓటర్ మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ విజయం వచ్చేలా అందరు కృషి చేయాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో దొమ్మాట శ్రీనివాస్, బోడిగం లింగారెడ్డి, స్థానిక రాజు, అంబసాని కుమార్,సిద్దయ్య, మధుసూదన్రెడ్డి,సిద్దయ్య,ప్రభాకర్ ,చందు ,రాజయ్య, నాగరాజు, పయ్యావుల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ మిక్స్ ప్లాంట్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 8: ములుగు మండలం లోని, జాకారం గ్రామములో రెడ్ మిక్స్ ప్లాంట్ ను ప్రారంభించిన, రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాంట్ యాజమాన్యం నాణ్యత, ప్రమాణాలు పాటించి పేరు ప్రఖ్యాతలు సంపాదించు కోవాలని, ములుగు జిల్లా కేంద్రానికి దగ్గర ఈ ప్లాంట్ ను ఏర్పాటు చెయ్యడం శుభా పరిణామనీ,గతంలో వరంగల్ నుండి రెడ్ మిక్స్ తెచ్చుకోవా లంటే ప్రజలపై కొంత మేర ఆర్థిక భారం పడేదని దీనిని ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని, మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ కార్యకర్తలు



ప్రజా గొంతుక న్యూస్,:

మంచిర్యాల నియోజకవర్గం, నస్పూర్: మంచిర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన బండారు సుధాకర్ ను శనివారం మంచిర్యాల మున్సిపాలిటీలోని మూడు, నాలుగవ వార్డులు అయిన కృష్ణ కాలనీలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపి మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించి, సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరేపు రాజు, లసెట్టి శ్రీనివాస్, రాగిడి రాజు, కోరపు తిరుపతి, వాసాల శంకర్, కె. మహేష్, గొడుగు వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బడిబయట పిల్లలు 16,683 మంది



- ప్రాథమిక స్థాయిలో 11,405, మాధ్యమిక స్థాయిలో 5,278
- జోగులాంబ గద్వాలలో అత్యధికంగా 1,221 మంది
- హన్మకొండలో అత్యల్పంగా 120 మంది
-విద్యాశాఖ సర్వేలో గుర్తింపు

హైదరాబాద్:

రాష్ట్రంలో బడిబయట పిల్లలు 16,683 మంది ఉన్నారు. వారిలో ప్రాథమిక (ఎలిమెంటరీ) స్థాయిలో 11,405 మంది, మాధ్యమిక (సెకండరీ) స్థాయిలో 5,278 మంది పిల్లలున్నారు. పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా 1,221 మంది ఉన్నారు. వారిలో ప్రాథమిక స్థాయిలో 956 మంది, మాధ్యమిక స్థాయిలో 265 మంది ఉన్నట్టు గుర్తించారు. హన్మకొండ జిల్లాలో అత్యల్పంగా 120 మంది ఉన్నారు. వారిలో ప్రాథమిక స్థాయిలో 95 మంది, మాధ్యమిక స్థాయిలో 25 మందిని గుర్తించారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాథమిక స్థాయిలో 659 మంది, మాధ్యమిక స్థాయిలో 303 మంది కలిపి 962 మంది ఉన్నారు. కామారెడ్డి జిల్లాలో ప్రాథమిక స్థాయిలో 591 మంది, మాధ్యమిక స్థాయిలో 348 మంది కలిపి 939 మంది,

బడిబయట ఉన్న పిల్లల వివరాలు


| జిల్లా | ప్రాథమిక స్థాయి | మాధ్యమిక స్థాయి |
|---|---|---|
| 1. ఆదిలాబాద్ | 563 | 121 |
| 2. భద్రాద్రి కొత్తగూడెం | 429 | 143 |
| 3. హన్మకొండ | 95 | 25 |
| 4. హైదరాబాద్ | 553 | 21 |
| 5. జగిత్యాల | 220 | 232 |
| 6. జనగామ | 133 | 130 |
| 7. భూపాలపల్లి | 236 | 131 |
| 8. జోగులాంబ గద్వాల | 956 | 265 |
| 9. కామారెడ్డి | 591 | 348 |
| 10. కరీంనగర్ | 275 | 333 |
| 11. ఖమ్మం | 456 | 377 |
| 12.ఆసిఫాబాద్ | 659 | 303 |
| 13. మహబూబాబాద్ | 242 | 98 |
| 14. మహబూబ్‌నగర్ | 353 | 92 |
| 15. మంచిర్యాల | 135 | 215 |
| 16. మెదక్ | 246 | 165 |
| 17. మేడ్చల్ మల్కాజిగిరి | 440 | 20 |
| 18. ములుగు | 201 | 67 |
| 19. నాగర్‌కర్నూల్ | 255 | 108 |
| 20. నల్లగొండ | 248 | 236 |
| 21. నారాయణపేట | 361 | 289 |
| 22. నిర్మల్ | 213 | 77 |
| 23. నిజామాబాద్ | 297 | 13 |
| 24. పెద్దపల్లి | 88 | 67 |
| 25. రాజన్న సిరిసిల్ల | 181 | 125 |
| 26. రంగారెడ్డి | 550 | 163 |
| 27. సంగారెడ్డి | 585 | 107 |
| 28. సిద్దిపేట | 458 | 398 |
| 29. సూర్యాపేట | 192 | 91 |
| 30. వికారాబాద్ | 343 | 210 |
| 31. వనపర్తి | 493 | 146 |
| 32. వరంగల్ | 153 | 124 |
| 33. యాదాద్రి భువనగిరి | 205 | 38 |
| మొత్తం | 11,405 | 5,278 |

సిద్దిపేట జిల్లాలో ప్రాథమిక స్థాయిలో 458 మంది, మాధ్యమిక స్థాయిలో 398 మంది కలిపి 856 మంది ఉన్నట్టు అధికారులు గుర్తించారు. హైదరాబాద్ జిల్లాలో ప్రాథమిక స్థాయిలో 553 మంది, మాధ్యమిక స్థాయిలో 21 మంది కలిపి 574 మంది పిల్లలున్నారు.

వారి వయస్సు తగ్గ తరగతిలో ప్రవేశం

బడి బయట ఉన్న పిల్లలు మధ్యలో చదువును మానేయడం, పాఠశాలలకే వెళ్లని వారు ఉండొచ్చు. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2010, ఏప్రిల్ ఒకటో తేదీన అమల్లోకి వచ్చింది. 6-14 ఏండ్ల వయస్సు గల పిల్లలను బడిలో తప్పనిసరిగా చేర్పించాలని చట్టం చెబుతోంది. బడి బయట ఉన్న బడిఈడు పిల్లలను విద్యాశాఖ గుర్తించింది. రాష్ట్రవ్యాప్తంగా 16,683 మంది ఉన్నారు. బడిబయట ఉన్న పిల్లలను వారి వయసుకు తగ్గ తరగతిలో ప్రవేశం కల్పించాలి. ఆ తరగతిలో కూర్చోవడానికి ముందు వారికి తగిన అభ్యసనా స్థాయిని పెంచాల్సిన అవసరముంది. ఆ పిల్లలకు ప్రత్యేక బోధన కార్యక్రమం చేపట్టాలని విద్యాహక్కు చట్టంలో నిబంధనలు చెప్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ చిత్తశుద్ధితో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడమే కాకుండా వారిని బడుల్లో చేర్పించి నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరమున్నది.

## ఈనాడు అధినేత రామోజీరావు మృతి రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు, రాష్ట్రమంత్రి వర్యులు సీతక్క




ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు జూన్ 8:గత కొంత కాలంగా అనారోగ్య సమస్య లతో బాధపడుతున్న ఆయన, తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో నానక్ గూడలోని స్టార్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందగా, ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

రామోజీరావు. ఈనాడు సంస్థలు, మార్గదర్శి చిట్ ఫండ్స్, ప్రియా ఫుడ్స్ వంటి వ్యాపారాలు నెలకొల్పి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అంతేగాక రామోజీ ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసి, హైదరాబాద్ సినీ పరిశ్రమ అభివృద్ధిలో భాగమయ్యారని, ఆయన మరణం రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి, సంతాపం తెలిపారు.